తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
2 ఏప్రిల్ 2024
పేజీలు : 08





# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు

- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ఏటూరునాగారం, ఏప్రిల్ 01(జనంసాక్షి) :** రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఏటూరు నాగారం ఆకులవారి గణపురం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏటూరునాగారం మండలంలోని రైతు వేదికలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలుపై శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించడం కోసం 144 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో సోమవారం నుంచి ములుగు 3, వెంకటాపూర్ 3, గోవిందరావుపేట 3, తాడ్వాయి 3, ఏటూరు నాగారం 3, మంగపేట 2, వెంకటాపురం 2, కన్నాయిగూడెం 1, వాజేడు 1, మండలాలలో రైతులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఏప్రిల్ రెండవ వారం లో 73, మూడవ వారం లో 49 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులు కష్టపడి శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరపై రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని అన్నారు. గ్రేడ్ ఏ రకం వరి ధాన్యానికి ప్రభుత్వం 2,203 రూపాయలు, సాధారణ రకం వరి ధాన్యానికి 2,183 రూపాయల మద్దతు ధర తో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రంలో మిగతా 2లో.

# దందా అంతా ఆ ఇద్దరి సార్లదే..




## ఏటూరునాగారం మేజర్ పంచాయతీలో వారు ఆడిందే ఆట

**ఏటూరునాగారం, ఏప్రిల్ 01(జనంసాక్షి) :** మేజర్ గ్రామ పంచాయతీ అయినా ఏటూరునాగారంలో ప్రస్తుతం గ్రామపంచాయతీ పనితీరు ఏ విధంగా ఉందో అర్థమౌతుంది. ఇక్కడ కాంట్రాక్ట్ వసూలు సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా సాగడం వల్ల కనీసం సిబ్బంది వేతనాలు కూడా ఇవ్వలేని దయనీయ స్థితిలో ఏటూరునాగారం గ్రామ పంచాయతీ ఉంది. ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను 50 శాతం శాశ్వత పనులు మిగిలిన 50 శాతం నిధులతో గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు, పారిశుద్ధ నిర్వహణ, వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత డ్రైనేజీల నిర్వహణ చేయవలసి ఉంటుంది. కానీ ఈ మేజర్ గ్రామపంచాయతీ లో రెగ్యులర్ ఉద్యోగస్తులను ప్రజా ప్రతినిధులతో కలిసి ఈ కాంట్రాక్ట్ ఉద్యోగస్తులు ప్రభుత్వ నియమ నిబంధనాల ప్రకారం పని చేయనీయరు. గ్రామపంచాయతీకి రావలసిన ఇంటి పన్ను వసూలు మరియు పనేత్తరములు అనగా షాపింగ్ కాంప్లెక్స్, వారసంత, ఇసుక క్వారీల ద్వారా వచ్చే డబ్బులను వసూలు చేయ దంలో కాంట్రాక్ట్ వసూలు సిబ్బందిదే హవా నడుస్తుంది. గతంలో ఇచ్చట పనిచేసిన ఇద్దరూ ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేయించడంలో స్థానిక రాజకీయ నాయకులతో చేతులు కలిపి జిల్లా అధికారులతో మాట్లాడి బదిలీ చేయించడంలో వారి పాత్ర ఎంతో ఉంది అది అందరికీ తెలిసిన ఎవరూ బయటికి చెప్పలేని నిజం. ప్రస్తుతం ఆ గ్రామపంచాయితీ లో పేరుకే కార్యదర్శి, పెత్తనం మాత్రం కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్లది. స్కేల్ పోస్ట్ కార్యదర్శి మరియు జూనియర్ అసిస్టెంట్ ఉన్న వాళ్ళు



కేవలం సంతకనికే పరిమితం స్కేల్ పోస్ట్ బిల్ కలెక్టర్ ఉన్న పక్కన పెట్టిన వైనం ఎవరైనా వారికీ ఎదురు చెప్తే ట్రాన్స్ఫర్ అని బెదిరిప్పు వీళ్ళ పెత్తనం ఇంకా ఎన్ని రోజులు అని ప్రజలు వాపోతు న్నారు. గ్రామ పంచాయితీకి ఏదైనా పని ఉండి వెళ్ళాలంటే ఆలోచిస్తున్న వైనం వెళ్తే ఆ పని చేయడానికి ఎక్కడ డబ్బులు అడుగుతారో అని ప్రజలు వాపోతున్నారు. కావున పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఏటూరునాగారం గ్రామపంచాయతీ పై ప్రత్యేక దృష్టి పెట్టి నిబద్దతో పనిచేసే అధికారులను నియమించి అన్ని తామై చక్రం తిప్పు తున్న తాతకాలిక ఉద్యోగస్తులను పక్కకు పెట్టి అభివృద్ధి అయ్యే విధంగా చేయ గలరని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# ఇస్లాం సందేశం శాంతి మార్గం

- **ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యేలు వినోద్, వివేక్**



**బెల్లంపల్లి, ఏప్రిల్ 1, (జనంసాక్షి) :** ఇస్లాం సందేశం శాంతి మార్గం అని బెల్లంపల్లి, చెన్నూర్ ఎమ్మెల్యేలు గడ్డం వినోద్ వెంకట స్వామి, వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రగతి కళాశాలలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అమ్జద్ బాయ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసం అంటేనే పవిత్ర మాసం అని, రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో నియమ నిష్టలతో ఉపవాసం ఉంటారని అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో ఇస్లాం సందేశం శాంతి మార్గాన్ని సూచిస్తుందని అన్నారు. ఉపవాసం ఉన్న ముస్లింలతో కలిసి ఉపవాస విరమణ చేయించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ముస్లింలకు అండగా ఉందని అన్నారు. ముస్లిం సమాజానికి భద్రత అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్సే అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అమ్జద్ భాయ్, మున్సిపల్ మాజీ చైర్మన్ సూరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్, నాయకులు మునిమంద రమేష్, ఆబిద్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 32 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ బదిలీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని కోరారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ధరఖాస్తుదారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కమిటీ, సిబ్బందికి శిక్షణ

● జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ బ్యూరో, మార్చి 01(జనంసాక్షి ):** కనీస మద్దతు ధరపై రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం నాడు, జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి లిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్లి వరి ధాన్యం, కొనుగోలు కమిటీ, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం, అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీస మద్దతు ధరపై (ఏ గ్రేడ్ – 2203, కామన్ గ్రేడ్ – 2183) రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు



ఎటువంటి ఇబ్బంది కలగకుండా టోకెన్ పద్ధతి ద్వారా సేకరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తేమ శాతం (17%) ఉండేలా చూసుకోవాలన్నారు. వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులను సరిచూసుకోవాలని, వాటిని సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా వేసవి దృష్ట్యా రైతులకు, నిర్వాహకులకు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, నీడ, షెడ్లు, టెంట్లు, కుర్చీలు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. అంతకుముందు సంబంధిత కొనుగోలు కేంద్రాల సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణను ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీఏవో వినోద్ కుమార్, డీఆర్డీఓ మొగులప్ప, డీఎంఓ నరేందర్ రెడ్డి, డీఎం సీఎస్ ప్రసాద్, డీఆర్డీఏ శ్రీనివాస్, డీపీఎం రాజేందర్ ప్రసాద్, లారీ కాంట్రాక్టర్స్, మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● ఏపీఎం ముక్కెర ఈశ్వర్



**చెన్నారావుపేట, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మహిళ సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం ముక్కెర ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రంను మండల సమైఖ్య అధ్యక్షురాలు కర్ధూరి హైమ, విఓ అధ్యక్షురాలు కత్తి అనిత,కొక్కు యమున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీ సీ సుజాత, కట్టయ్య, విఓఏలు అనిత, స్వరూప అకౌంటెంట్ రజిత సభ్యులు యాదమ్మ, మాధవి, వసంత, తీగుల్ల మాధవి, నిర్మల, లక్ష్మి, పద్మ, నసీ మున్నిస బేగం, మానస, రూప, రజిత, రైతులు వీరాస్వామి,యాకయ్య, దేవ్ సింగ్, ప్రభాకర్,బుర్ర సుదర్శన్ గౌడ్ ,వెంకన్న,హమాలీ పెద్ద మనిషి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ వీరు నాయక్,కాంగ్రెస్ నాయకులు భద్రు నాయక్ల తండ్రి హచ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ మరణించగా, విషయాన్ని తెలుసుకున్న గోపాల్ నాయక్ వారి స్వగృహానికి వెళ్లి మృతుని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన కుమారులు మాజీ ఉప సర్పంచ్ వీరు నాయక్,భద్రు నాయక్,భార్య నర్సమ్మలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేశ్,మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్,నాయకులు వీరు నాయక్, లావుడ్యా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా జయశ్రీ బాధ్యతలు



**చిట్యాల, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** చిట్యాల మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా టి.జయశ్రీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో రామయ్య పదవి విరమణ పొందగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించి చిట్యాల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నూతనంగా ఎంపీడీవో గా పదవి బాధ్యతలు స్వీకరించిన జయశ్రీ ని కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చంతో మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.

## ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు

పండించిన ధాన్యం మన జిల్లాలోకి రాకుండా వాజేడు మండలం పేరూరు గ్రామం లో అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశామని మూడు షిఫ్ట్ లలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. రైతులు కాలానుగుణంగా పంట మార్పిడి పై దృష్టి పెట్టాలని వేసవికాలంలో తక్కువ నీరుతో పండించే పంటలపై అవగాహన పెంచుకొని సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డిఏవో విజయ్ చంద్ర, డిసిఓ సర్దార్ సింగ్, గిరిజన సహకార సంస్థ మేనేజర్ దేవా, స్థానిక ఎమ్మార్వో జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కె.రమాదేవి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం

**ఏటూరునాగారం, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో ఎన్ఎస్–ఎస్ డాక్టర్ రాధిక ప్రోగ్రాం ఆఫీసర్ వాలంటరీస్, టిటిడబ్ల్యూ ఆర్డిసి ములుగు వారి ప్రోగ్రాం ఆఫీసర్ ఆధ్వర్యంలో ఏడు రోజుల్లో స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాధిక మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కేయూ నుండి అలర్ట్ చేయడం జరిగింది ఈ గ్రామానికి సంబంధించిన రిక్రూట్మెంట్ ఏమున్నాయి, ఏమీ లేవు, ఉంటే ఎలా అవుతున్నాయి, లేకపోతే ఏం చేయాలి ఇక్కడున్న వాతావరణం ప్రజల ఆరోగ్య సమస్యలు, గ్రామంలో ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని క్లీన్ అండ్ గ్రీన్ ఎలా ఉన్నదన్న ముఖ్య ఉద్దేశంతోనే ఇక్కడికి రావడం జరిగింది. ఇది ఏడు రోజుల ప్రోగ్రాం కావున మేము ఇక్కడ ఏడు రోజులు ఉండి ఏమేం చేయాలి చెత్తాచెదారం లాంటి సమస్యలు గ్రామ సమస్యలు ఏమున్న చేసి వెళ్తాము మాకు సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ ఇందులో వాలంటరీస్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఉమాదేవి, పిటిడబ్ల్యూ ఆర్ డిసి గర్ల్స్, వాలంటరీస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సాగర్ ప్రాజెక్టు సందర్శన



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల కాంగ్రెస్ నాయకులు సోమవారం ధర్మసాగర్ ప్రాజెక్టును (దేవాదుల కెనాల్) సాగునీరు రావడానికి ప్రాజెక్టులను సందర్శించారు. సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రాజెక్టులో నీళ్లు లేనందున ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామలలో సాగునీరు ఇవ్వడానికి సాంద్రత లేనందున పంట పొలాలకు నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదు కావున రైతులు కొద్దిగా ఓపికగా ఉండాలని త్వరలో నీటి విడుదల కోసం అన్ని చర్యలు తీసుకుంటారని అధికారులు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి,ఐలయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుగూరి రాజు ,సంతాజి, కేతరి లక్ష్మారెడ్డి, మాచర్ల సదానందం గౌడ్, కుమార్ స్వామి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## డెలివరీ కిట్టు అందజేత

● మండల వైద్యాధికారి చైతన్య

**దంతాలపల్లి ఏప్రిల్ 01(జనం సాక్షి) :** మండలంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జన్మనిచ్చిన రేపోని గ్రామానికి చెందిన చిట్టి మల్ల సహారా 2.75 కేజీల పాపకు జన్మనిచ్చిన సందర్భంగా వైద్యాధికారి చైతన్య డిలివరీ కిట్టు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. డిలివరీ కిట్టు ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిందన్నారు. డిలివరీ కిట్టును ప్రతి ఒక్క గర్భిణి ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు కావడానికి డిలివరీ కిట్ ను ప్రవేశ పెట్టారాన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో కి వెళ్లి ఆర్థిక ఇబ్బందులకు గురికావదని అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ బాలాజీ నాయక్, స్వరూప, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

### డీజే బాక్సులు దొంగలించాడనే నెపంతో

## యువకునిపై దాడి చేసిన నిందితులు అరెస్ట్



**కొత్తగూడ, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పోగుళ్ల పల్లి గ్రామం లోని డి జె బాక్సులు దొంగలించావని గ్రామ పంచాయతీలో దళిత యువకున్ని కొట్టిన సంఘటనపై పూర్తి వివరాలు సేకరించి నిందితులపై కేసు నమోదు అయినట్లుగా స్థానిక ఎస్సై దిలీప్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మార్చి 19న పొగుళ్లపల్లి గ్రామంలో అర్ధరాత్రి చిట్యాల గడ్డ,గుంజేడు గ్రామంనికి చెందిన వంకాయల కార్తీక్ (20) తండ్రి ప్రభాకర్పై విచక్షణారహితంగా కట్టేసి కర్రలతో దాడి చేసిన ఘటనపై మహబు బాబాద్ డిస్పీపి నేరస్థలాన్ని పరిశీలించి విచారణ జరిపారు. దాడికి భాద్యులైన వరిని గుర్తించి సోమవారం రోజున ఏడుగురు నేరస్థులను అరెస్టు చేశారు. గద్దె అశోక్, అటుకూరి హరీశ్, చెవ్వ శివ, వట్టం నాగరాజ్, గుగ్గిళ్ల నర్సయ్య, బైరబోయిన అశోక్, గాజుల వెంకటేశ్వర్లు అనే నిందితులను జ్యూడిషియల్ రిమాండ్కు పంపినట్టు ఎస్ఐ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**చిట్యాల, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిరుమలాపురం గ్రామ శివారులో హెడ్ కానిస్టేబుల్ యాకయ్య వాహన తనిఖీ చేస్తుండగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం అంకుశాపూర్ గ్రామానికి చెందిన ఉట్ల అనిల్, చిట్యాల మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ ఓనర్ దేవ సతీష్ కుమార్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి శ్రావణ్ పేర్కొన్నారు.

# పటేల్ యూత్ గర్జన ర్యాలీని విజయవంతం చేద్దాం

- మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పటేల్



నిర్మల్ బ్యూరో, ఏప్రిల్01 (జనంసాక్షి) : పటేల్ వంతి యూత్ గర్జన ర్యాలీని విజయవంతం చేయాలని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మారుతీ ఇన్ బంకెట్ హాల్ లో సోమవారం మున్నూరుకాపు సంఘం పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న కరీంనగర్‌లో నిర్వహించే పటేల్ యూత్ గర్జన పోస్టర్స్ మరియు స్టికర్స్ ను పలువురు సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘ అభివృద్ధి కొరకు ప్రతీ ఒక్క కుటుంబ సభ్యులందరూ సమిష్టి గా కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. మన ఐక్యతను చాటాల్సిన సమయం కాబట్టి ప్రతి ఒక్కరు ప్రతి మండలానికి గ్రామానికి చేరే విధంగా అందరం కృషి చేసి పటేల్ యూత్ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.నా వంతుగా సంఘ అభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ సేవలు అందించుటకు ముందుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యన్న గారి భూమయ్య, యం. సి . లింగన్న,కొట్టె శేఖర్,పాకాల రామచందర్,కౌన్సిలర్స్ లక్కా కుల నరహరి, గండ్రత్ రమణ,ఆదుముళ్ల పద్మాకర్,గుమ్ముల అశోక్ మున్నుకపు జర్నలిస్టు ఫోరమ్ జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రాజేందర్ పటేల్, అభిషేక్ పటేల్,కడెం మండల్ కన్వీనర్ స్వామి పటేల్,నవీన్ పటేల్ బైంసా కన్వీనర్, బండి సందీప్ పటేల్, మండల పట్టణ కుల సభ్యులు ,తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి

నిర్మల్ బ్యూరో, ఏప్రిల్01,జనంసాక్షి, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ , శ్రీ గ్రీన్ వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాలపై జరిగే అనర్థాలపై సోమవారం మున్సిపల్ కార్యాలయంలో విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ తో పర్యావరణానికి పెనుముప్పు వాటిని ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరారు.



## విద్యార్థులు గొప్ప లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలి

- ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్
- నిస్సి పాఠశాల వార్షికోత్సవం లో అలరించిన విద్యార్థుల నృత్యాలు




ఖానాపూర్ రూరల్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) : విద్యార్థులు చదువుతూ గొప్ప లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఖానాపూర్ మండలం మస్కాపూర్ సి ఎమ్ రావు గార్డెన్‌లో నిర్వహించిన నిస్సి పాఠశాల వార్షికోత్సవానికి ఎమ్మెల్యే బొజ్జు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ప్రావీణ్యం పెంచుకోవాలని, అలాగే తల్లిదండ్రులు విద్యార్థుల అలవాట్లు ను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఆయన అన్నారు. నిస్సి పాఠశాలల ఉపాధ్యాయ బృందం మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళ సాధికారత కొరకు నిస్సి పాఠశాల కృషి చేయడం అభినందనీయంగా ఉందని ఎమ్మెల్యే బొజ్జు అన్నారు.పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక పాటలతో నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ను పాఠశాల యాజమాన్యం విద్యాలత ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. వివిధ ఆట పాటల నృత్య పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే బొజ్జు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## కార్మికులకు మజ్జిగ పంపిణీ

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 01, (జనంసాక్షి) : మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఓసి కార్మికులకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండుట వలన కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా సోమవారం నుండి కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయనున్నట్లు ఓసి ప్రాజెక్టు అధికారి గోవిందరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి రోజు మజ్జిగ ప్యాకెట్లు అందుబాట్లో ఉంటాయని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సుధీర్, ఆర్కేపీ ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ ఆంజనేయులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ఇండ్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



చెన్నూర్ ఏప్రిల్ 01 (జనం సాక్షి) : నియోజకవర్గంలోని ఆయామండలాల్లోని గ్రామాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి ని పట్టణంలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఇండ్ల స్థలాల సమస్యలపై విన్నవించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అట్టెం మధునయ్య పట్టణంలో గత పది పదిహేను సంవత్సరాల నుండి ఇండ్ల స్థలాల కోసం సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని గతంలో చెన్నూరు బైపాస్ ఆస్నాద్ రోడ్డులో గల 836 సర్వే నెంబర్ లో రెండు ఎకరాల భూమిని ఇండ్ల స్థలాల కొరకు కేటాయించ వలసిందిగా అప్పటి తాసిల్దార్ ఆర్డీవో మరియు కలెక్టర్లకు కేటాయింపు కొరకు వినతి పంపడం జరిగిందని ఇప్పుడు అదే భూమిలో కొందరు దళారులు రాజకీయ నాయకులు సదరు సర్వేనెంబర్ పై దస్తావేజులు సృష్టించి క్రయవిక్రయాలు చేయడం జరుగుతుంది. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ , తాసిల్దార్ కి విన్నవించడం జరిగింది. వారు స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూనే బడా నాయకుల అధికారుల ఒత్తిళ్లకు క్రయవిక్రయాలు జరుగుతున్నట్లుగా మా దృష్టికి వచ్చింది .ఇట్టి స్థలంపై జోక్యం చేసుకొని జర్నలిస్టులకు కేటాయించిన భూమిని అన్యాక్రాంతం కాకుండా త్వరితగతిన ఇంటి స్థలాలకు కేటాయించడానికి చర్యలు తీసుకోవాలని మీడియా మిత్రుల తరఫున వినతి పత్రాన్ని ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించి సాధ్యా అసాధ్యాలపై అధికారులతో మాట్లాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పత్రికల విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



బెల్లంపల్లి, ఏప్రిల్ 1 (జనంసాక్షి) : బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం చిత్తాపూర్ గ్రామంలో సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఐకేపీ ఆధ్వర్యంలోని వరి కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2230/-, బీ రకానికి 2183/-, అందిస్తున్నామని ఏపీఎం విజయలక్ష్మి తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు పద్మ, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## నవోదయలో గొడిశాల జోగేష్‌కు సీటు



తొర్రూరు, ఏప్రిల్ 1(జనం సాక్షి) : తొర్రూరు పట్టణంలోని న్యూ హరీష్ అకాడమీ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన గొడిశాల జోగేష్ ఆదివారం విడుదల చేసిన నవోదయ విద్యాలయ ఫలితాలలో సీటు పొందినట్లు, కొచింగ్ నిర్వాహకులు తండా .హరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దమప్పారం గ్రామానికి చెందిన జోగేష్ కు సీటు రావడం పట్ల తండ్రి గొడిశాల .నగేష్ ,మరియు వారి గ్రామస్థులు ,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## వాణి విద్యానికేతన్ స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలి

- ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 01 (జనం సాక్షి) : వరంగల్ ఎస్ఆర్ఆర్ తోటలోని వాణి విద్యానికేతన్ స్కూల్ పర్మిషన్ రద్దు చేసి ఆర్డెడిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఆఫీస్‌లోని డిఆర్ఒకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగడ్డంనాగార్జున మాట్లాడుతూ వరంగల్ జిల్లా కరీమాబాద్ ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతం లోని వాణి విద్యానికేతన్ లో నాలుగో తరగతి చదువుతున్న కీర్తన అనే విద్యార్థిని ని మార్చి 16వ తేదీన పి ఇ టి నరేష్ విచక్షణ రహితంగా కొట్టడం జరిగింది. ఆ సందర్భంలో ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ విజయ్ కుమార్ గారికి వినతిపత్రం ఇవ్వగా వారు స్పందించి వెంటనే ఎంక్వయిరీ చేయగా వాణి విద్యానికేతన్ స్కూలుకు ఒక పర్మిషన్ మాత్రమే ఉంది కానీ ఒక పర్మిషన్ తో రెండు పాఠశాలలను నడిపిస్తున్నారని ఆ ఎంక్వైరీలో తేలింది. ఆ రిపోర్టును వరంగల్ డిఈఓకు ఇచ్చారు. డిఈఓకు యం ఈ ఓ రిపోర్ట్ ప్రకారం స్కూల్ సీజ్ చేసే పర్మిషన్ రద్దు చేసే అధికారాలు ఉన్నప్పటికీ వారు 18-3- 2024 రోజున ఆర్డెడి గారికి స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని లేఖ ద్వారా తెలిపారు. గత 8 సంవత్సరాల నుండి ప్రభుత్వాన్ని తల్లిదండ్రులను మోసం చేస్తూ పర్మిషన్ లేకుండా ఉన్నట్లుగా చెప్పి అక్రమంగా స్కూల్ నడిపిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్‌కన్వీనర్ మాస్ సావిత్రి వరంగల్జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల సాయికుమార్ కమిటీ సభ్యులు మాగాని సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో అన్నదానం



బెల్లంపల్లి, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :బెల్లంపల్లి పట్టణంలోని శంశీర్ నగర్ బస్తీలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కజ్జం రమేష్ సహకారంతో రోగులకు, గర్భిణీలకు అన్నదానం చేశారు. తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతిరోజూ అన్నదానం చేపట్టనున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రత్నం రాజన్న, ముత్త వెంకట రాజం, నాగుల లింగయ్య పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజల అప్రమత్తాతకు అధికారులు కృషి చేయాలి




**మరిపెడ, ఏప్రిల్ 01(జనం సాక్షి ):** వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండుటకు వైద్యా ధికారులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని డిప్యూటీ డీఎంఎచ్ఓ డాక్టర్ మురళీధర్ అన్నా రు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆసుపత్రి లో ఉన్న రికార్డు లు, ల్యాబ్ మరియు పార్మసీ పరిశీలించారు. వార్డులో చికిత్స పొందుతున్న పేషెంట్స్ తో మాట్లాడి వారి వివరాలు తెలిసికున్నారు, వేసవి కాలం లో వడదెబ్బ నుండి ప్రజలకు అవగాహనా కల్పించే కర పత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ వేసవి వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, సుపరువైజర్ వెంకటేశ్వర్లు, శోభ రాణి, లక్ష్మి,ఆప్తాలమిక్ అసిస్టెంట్ బాలాజీ, సుధాకర్, స్టాఫ్ నర్స్ సుందరి, మమతా, ల్యాబ్ అసిస్టెంట్ అనిత, ఫార్మసిస్ట్ సోములు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తిపన్నుపై ఐదు శాతం రాయితీ

### మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్



**తొర్రూరు :ఏప్రిల్ 1( జనం సాక్షి)** ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించే వారికి ఐదు శాతం రాయితీ ప్రకటించినట్లు మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్ అన్నారు. సోమ వారం ఆయన మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ ఆదేశాల మేరకు ఏప్రిల్ ఒకటో తారీకు నుండి ఏప్రిల్ 31 వ తారీకు వరకు తెలంగాణ ప్రభుత్వం ఆస్తి పన్నుపై 5% పర్సెంట్ రేబిట్ ఉందని కావున తొర్రూరు పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. ఆస్తిపన్ను వసూళ్లతో ఆదాయం పెరిగితే అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉండదన్నారు. కావున పట్టణ ప్రజలందరూ ఈ ఫైవ్ పర్సెంట్ రెబీట్ నూ సద్వినియోగం చేసుకోగలరని అన్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్ట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పోలీసుల వాహన తనిఖీలు



**వెంకటాపూర్,ఏప్రిల్01(జనంసాక్షి):** –త్వరలో జరగ నున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వెంక టాపూర్ ఎస్ ఐ చల్లా రాజు ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం మండలంలోని రహదా రుల వెంట ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి బుక్ ,సి బుక్ ,తదితర వాహన పత్రాలను పరిశీలించడం తో పాటు వాహనదారుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. అంతే కాకుండా అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించి సొంత పూచికత్తుపై విడిచిపెట్టారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలను పాటించాలని సూచించారు. ఎన్నికల నియమాల్ని ఉల్లం ఘించినట్లయితే చట్టపర చర్యలు తీసుకోక తప్పదని ఎస్ఐ చల్ల రాజు తెలిపారు.

## వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 01 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని శంభునిపేట గణేష్ నగర్ సోమవారం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం వైభవంగా జరిగి ంది అదేవిధంగా నవగ్రహ విగ్రహాలను కూడా ప్రతిష్ఠించారు ఈ సందర్భంగా ఉదయం ఎని మిది గంటల ఒక్క నిమిషములకు యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట దృష్టి కుటు ంబం మంగళ శాసనం మొదలైన పూజా కార్యక్రమాలని వేలాదిమంది భక్తుల సమక్షంలో అర్చకులు వేణునాధచార్యులు విగ్రహ ప్రతిష్టాపన రఘునాథ ఆచార్యులు ము దుంబా రఘు నాథచార్యులు రాహుల్ ఆచార్యులు గీత చార్యులు తిరుమల చార్యులు శ్రీనివాస రామానుజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం మహా అన్నదాన కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు శ్రీనివాసరావు సుతారి రాజు కొండం వెంకట్ రెడ్డి గండ్రాతి రవీందర్ చిన్నాల రాధా కిషన్ బండారి రవి బాబు అలువాల సారంగం అల్వాల రంజిత్ జై కిరణ్ గుగులోతు గంట వేణుగోపాల్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## వరి వేస్తే ఉరి అని చట్టాలు తెచ్చిన నువ్వా పరామర్శించేది

### డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**జనగామ బ్యూరో, మార్చి 01(జనంసాక్షి ):** భారతదేశ చరిత్రలో ఏనాడు ఏ రైతు కూడా 14 నెలలు దేశ రాజధానిలో పోరాటం చేస్తుంటే, రైతు పక్ష పాతి అని చెప్పుకునే నువ్వు ఎందుకు అసెంబ్లీ తీర్మానం చేసి ఆనాడు రైతులకు మద్దతుగా తీర్మానం చేయలేకపోయారు. నల్ల చట్టాల తో రైతుల వెన్నుముకను విరిచి కార్పొరేటర్ సంస్థల చేతిలో రైతుల చెమట చుక్కలను అమ్మాలని చూసిన బిజెపి ప్రభుత్వాన్ని ఏ రోజు కూడా విమర్శించకుండా అంత పెద్ద పోరాటం చేసి నడివీధులలో వంటావార్పు చేసుకుని, జాతీయ రహదారులను దిగ్బం ధం చేస్తుంటే ఏ ఒక్కరోజు కూడా నోరు తెరవని నువ్వు వందలాదిమంది రైతుల ప్రా ణం పోతుంటే రైతుల కరువు పై పరామర్శించడం సిగ్గుచేటు. గత తొమ్మిది సంవత్సరాల మీ ప్రభుత్వంలో వేలాది మంది రైతులు ఉరివేసుకొని అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటే ప్రతి ఒక్క రైతును పరామ ర్శించని నువ్వు 100 రోజులలో ప్రజాపక్షపాతిగా రైతు ప్రజాపక్ష పాతిగా రైతుల శ్రేయస్సు పరమావధిగా రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పరిపాలనను విమర్శించే స్థాయా నిది...? పది సంవత్సరాలుగా ఫామ్ హౌస్ కి పరిమితమైన నువ్వు ప్రజలను కాదు ప్రభుత్వంలో ఉన్న మంత్రులను కూడా కలవలేని పరిస్థితి. నువ్వు ఫామ్ హౌస్ వ్యవసాయం చేస్తూ ఎకరానికి కోటి రూపాయలు సంపాదిస్తున్న అని అబద్ధపు ప్రచారం చేసి వరి వేస్తే నష్టం జరుగుతుందని వరి వేసుకున్నటువంటి రైతులను ఇబ్బందుల పాలకు చేసిన గురి చేసిన నువ్వా పరమర్శించేది. వందరోజుల పరిపాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీటవేసి అనునిత్యం రైతుల కోసం పనిచేస్తున్నటువంటి రేవంత్ రెడ్డి గారి పరిపాలనకు భయభ్రాంతులకు గురైపోయి ఏనాడు రైతు సంక్షేమం తెలియని నువ్వు హుటాహుటిన తెలంగాణ సాయుధ పోరాటానికి జీవం పోసి, మలివిడత ఉద్యమానికి ప్రాణం పోసిన ఉద్యమాల పురిటిగడ్డ జనగామ జిల్లాలో అడుగ ుపెట్టేటప్పుడే నీ పతనానికి నాంది పలికిన ఓరుగల్లు గడ్డమీద అడుగుపెట్టి ఇంకా అబద్ధాలు ఆడుతా అంటే ప్రజలు నమ్మలేరు.నీ పాలనపై విరక్తి చెందే కదా నిన్ను అతలాపాతరానికి తొక్కేశారు ప్రజలు. అత్యంత చైతన్యవ ంతమైనటువంటి జిల్లాలో అడుగుపెట్టేటప్పుడే అవాక్కులు చవాకులు పలకడం మానేసి రావాల్సింది. ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన ఇంకా కళ్ళు తెరవకపోతే మిమ్మల్ని ఏ పేరుతో వర్ణించాలి. నిజమైన ఉద్యమకారులను వారి కన్నీరు వారి త్యాగం నీకు శాపమై నిన్ను రాజకీయంగా పతనానికి గురిచేసింది. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ప్రతిపక్ష పార్టీగా ఏ పద్ధతిలో పని చేస్తే ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకుంటామో ఆ స్థానం కోసం ప్రయత్నించు తప్ప ఈ పగటి వేషాలు మానేసి ఫామ్ హౌస్ లోనే పండుకోమని ఈ సందర్భంగా హితవు పలికారు.

## కడియం శ్రీహరిని, కావ్యను సన్మానించిన జిల్లా నాయకులు



**స్టేషన్ ఘన్ పూర్ , ఏప్రిల్ 01 , ( జనం సాక్షి ) :**స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, కడియం కావ్యని హనుమకొండ లోని కడి యం శ్రీహరి నివాసం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు పిఎసిఎస్ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి, కంచనపల్లి పిఎసిఎస్ చైర్మన్ చీమలపా టి రవీందర్,స్టేషన్ఘన్పూర్ పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి , గాదె మహేందర్ రెడ్డి , రఘునాథపల్లి మండల ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురా లు పేర్ని ఉష రవి కురుమ మర్యాద పూర్వకం కలిసి కడియం శ్రీహరి, డాక్టర్ కడియం కావ్య కాంగ్రెస్ లో చేరిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మాజీ డీసీసీ అధ్యక్షులు జంగారాఘవరెడ్డిని వారినివాసంలో జిల్లా నాయకులు పిఎసిఎస్ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి , కంచనపల్లి పిఎసిఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్ , స్టేషన్ఘన్పూర్ పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి , గాదె మహేందర్ రెడ్డి , రఘునాథపల్లి మండల ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు పేర్ని ఉష రవికురుమ మర్యా దపూర్వకం కలిసి పూల బొకేతో, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## రైతులకు మేలు చేసేందుకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు



### మండల విస్తీర్ణ అధికారి: దీక్షిత్ కుమార్

**దంతాలపల్లి ఏప్రిల్ 01(జనం సాక్షి)** రైతు లకు మేలు చేసేందుకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ విస్తీర్ణ అధికారి దీక్షిత్ కుమార్ అన్నారు ఉమ్మడి నరసింహుల పేట పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొను గోలు కోసం మండలంలోని గున్నేపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ను సోమవారం ప్రారంభించారు. అనం తరం వారు మాట్లా డుతూ పంటకు గిట్టుబాటు ధర అందిం చడంలో ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నదని అన్నారు. నిబంధనలకు లోబడి ధాన్యం కేంద్రాల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు గన్ని సంచులు లారీల కొరత లేకుండా చూస్తామని నాణ్యత కలిగిన ఏ గ్రేట్ రకానికి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర 2183, అందేలా చూస్తామని వారు అన్నారు.మధ్య దళారులను ఆశ్రయించవద్దని....రైతులు మధ్య దళారులను ఆశ్రయించవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకోవాలని సి ఓ, టి. వెంకన్న రైతులకు సూచించారు.ఆదిలోనే మౌలిక వసతులు కరువు.. .దంతాలపల్లి మండలం లోనీ గున్నేపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాలు ఎండ తీవ్రతకు టెంట్లు, కుర్చీలు, త్రాగునీరు, శానిటైజర్ లు తదితర మౌలిక సదుపాయాలు ఆదిలోనే కనపడకపోవడంతో రైతులు భయాం దోళనకు గురవుతున్నారు. రైతులకు గాని మీడియా ప్రతినిధులకు గాని ఏలాంటి సమాచారం చేరవేయకుండానే తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అధికారులు.

# ఎమ్మెల్యేకు చిత్ర పటాన్ని అందించిన ఆర్టిస్టులు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్టిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్ర పటాన్ని ఆయనకు అందజేశారు. ముందుగా జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన ఆర్టిస్టులు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా ఆర్టిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొడ్ల శ్రీనివాస్, రేణిగుంట్ల చందర్ లు మాట్లాడుతూ జిల్లాలో అనేక మంది ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగాలు లేక, పెయింటింగ్ పై ఆసక్తితో చిత్రకళాకారులుగా స్థిరపడడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఫ్లెక్సీ ప్రింటింగ్ ల రాకతో ఆర్టిస్టుల బతుకులు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ, అంగన్వాడి, ఫారెస్ట్, వైద్యశాఖ తదితర శాఖలకు చెందిన పెయింటింగ్ పనులను కాంట్రాక్టులకు కాకుండా స్థానిక ఆర్టిస్టులకు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన పెయింటింగ్ లను స్థానిక జిల్లా ఆర్టిస్ట కళాకారులకే అందించడం వల్ల ఆర్థికంగా నిలబడే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలకు చిత్రకళాకారుల నైపుణ్యతను తెలియపరచేందుకు జిల్లా కేంద్రంలో ఒక ఆర్ట్ గ్యాలరీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే జిల్లాలోని నిరుపేద ఆర్టిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి ఆదుకోవాలని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఆర్టిస్టులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తిరుణహరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుర్రం చందు, రామ్మోహన చారి, కోశాధికారి మొలుగూరి రాజు, కార్యవర్గ సభ్యులు గడ్డం తిరుమలేష్, అశోక్ చారి, అందె కుమార్, శంకర్, దుబ్యాల రాజు, ప్రవీణ్ కుమార్, దూడపాక రమేష్, రాజు, రాంబాబు, రాజు, పుట్టకొక్కుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ యూత్ గర్జన ర్యాలీని విజయవంతం చేద్దాం

## మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పటేల్



. **నిర్మల్ బ్యూరో, ఏప్రిల్వ01,జనంసాక్షి,,**పటేల్ యూత్ గర్జన ర్యాలీని విజయవంతం చేయాలని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మారుతీ ఇన్ బంకెట్ హాల్ లో సోమవారం మున్నూరుకాపు సంఘం పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పటేల్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూఈ నెల 14వ తేదీన కరీంనగర్ లో నిర్వహించే పటేల్ యూత్ గర్జన పోస్టర్స్ మరియు స్టికర్స్ ను పలువురు సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘ అభివృద్ధి కొరకు ప్రతీ ఒక్క కుటుంబ సభ్యులందరూ సమిష్టి గా కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. మన ఐక్యతను చాటాల్సిన సమయం కాబట్టి ప్రతి ఒక్కరు ప్రతి మండలానికి గ్రామానికి చేరే విధంగా అందరం కృషి చేసి పటేల్ యూత్ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నా వంతుగా సంఘ అభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ సేవలు అందించుటకు ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న గారి భూమయ్య, యం. సి . లింగన్న,కొట్టే శేఖర్,పాకాల రామచందర్,కౌన్సిలర్స్ లక్కా కుల నరహరి, గండ్రత్ రమణ,ఆదుముళ్ల పద్మాకర్,గుమ్ముల ఆశోక్ మున్నుకపు జర్నలిస్టు ఫోరమ్ జిల్లా అధ్యక్షులు,,పూసా ల పోశెట్టి,,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రాజేందర్ పటేల్, అభిషేక్ పటేల్,కడెం మండల్ కన్వీనర్...స్వామి పటేల్,నవీన్ పటేల్ బైంసా కన్వీనర్,బండి సందీప్ పటేల్, మండల పట్టణ కుల సభ్యులు ,తదితరులు ఉన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు మరువద్దు

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 1 (జనం సాక్షి)** నాలుగు దశాబ్దాల కాలం పాటు పోలీసు శాఖలో విధులు నిర్వహించిన, శాంతి భద్రతలు పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించి పదవి విరమణ పొందుతున్న పోలీస్ అధికారులు సేవలు నేటి తరం పోలీసులు మరువద్దని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులు ఇన్స్పెక్టర్ సోమయ్య, ఎస్సై రుక్మాచారి, ఆర్ఎస్ఐ దాసు నాయక్, ఏఎస్ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, ప్రసాద్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల ప్రస్తుత స్థితిగతులను అడిగితెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్లిష్ట సమయాల్లో తమ కుటుంబాలకు దూరంగా వుంటూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన అలనాటి పోలీస్ అధికారులు నేటి తరం పోలీస్ అధికారులకు అదర్శంగా నిలుస్తారని, పదవీ విరమణ పొందిన తరువాత కుడా సమాజం నుండి గౌరవాన్ని పొందేవారు కేవలం పోలీస్ అధికారులు మాత్రమేనని, పదవీ విరమణ అనంతరం పోలీస్ అధికారులు తప్పసరిగా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలని, నిరంతరం వ్యాయము, యోగా సాధన చేయాలని, పదవీవిరమణ అనంతరం ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక లబ్దిని ప్రణాళికబద్దంగా పొదుపు చేసుకోంటూ కుటుంబ సభ్యులతో సంతోషకరమైన జీవితాన్ని గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి బారీ, అదనపు డిసిపిలు రవి,సంజీవ్,సురేష్‌కుమార్, ఏ.ఓ రామకృష్ణ, ఎసిపి అనంతయ్య, అర్.ఐలు శ్రీధర్, శ్రీనివాస్, స్పర్జన్ రాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్ గౌడ్ తో పాటు ఇతర పోలీస్ మరియు పరిపాలన సిబ్బంది పాల్గోన్నారు.

# అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి



**తొర్రూరు: ఏప్రిల్ 1(జనం సాక్షి)** అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ధరావత్ దేవేందర్ (52) మృతి చెందిన ఘటన డివిజన్ కేంద్రంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులోని దుబ్బ తండాకు చెందిన దేవేందర్ ప్రస్తుతం దంతాలపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎస్ జిటి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. గత కొంతకాలం క్రితం నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందారు. అనంతరం కొంత మేరకు ఆరోగ్యం కుదుటపడగా కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకొచ్చారు. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలిద్దామనుకునే సమ యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య జ్యోతితోపాటు కూతురు కుందన లు ఉన్నారు. ఏటీడీఓ బి సత్యవతి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మాజీ సర్పంచ్ చాపల బాపురెడ్డి, నాయకులు ధరావత్ సోమన్న, ముదసాని సురేష్, భూక్య హేమంత్, చంటి, అశోక్, గణేష్ లు సందర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీ

## చెక్ పోస్ట్ ల వద్ద నిఘా పెంచిన పోలీసులు

## 24 గంటల పాటు నిరంతర గస్తీ



**జనం సాక్షి ఏప్రిల్ 01 (తాడ్వాయి ):-** ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బు మద్యం ఇతరత్రా తరలించే వారిపై నిఘా ను పెంచారు. తాడ్వాయి ఏజెన్సీ గ్రామా లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. 24 గంటల పాటు బందోబస్తు నిర్వహిస్తున్నారు. మండలంలోని వాహనాలు తనిఖీలను పోలీసులు మరింత ముమ్మరం చేశారు. జిల్లా సరిహద్దు గ్రామాలైన బీరెల్లి, రంగాపూర్, కాటాపూర్, గంగారం గ్రామాల్లో సోమవారం నిఘా ఏర్పాటు చేసి ఈ వాహనాన్ని పూర్తిస్థాయిలో తనికి చేసి, వివరాలు తెలుసుకొని పంపిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# చలివేంద్రం ఏర్పాటు

## పోలీస్ శాఖ,జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో



**మంగపేట ఏప్రిల్ 01(జనంసాక్షి)**మంగ మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్ వద్ద పోలీస్ శాఖ,జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా సోమవారం చలివేంద్రం ప్రారంబి.ంచడం జరిగింది అని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ అన్నారు. ఈ సందర్భ ంగా నరేష్ మాట్లాడుతూ..ప్రతీ సంవత్సరం చలివేంద్రంను నిర్వహిస్తున్నామని ఈ వేసవిలో పోలీస్ శాఖ వారు వారి వంతుగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కు సపోర్ట్ చేసినందుకు పోలీస్ శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏటూరు నాగారం ఏఎస్పి మహేష్ గితే బాబా సాహెబ్ మాట్లాడుతూ జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్నటి వంటి సేవ అభినం దనీయమన్నారు. ట్రస్ట్ ద్వారా ప్రజలకు మంచి చేసే ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయా లని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజు, స్థానిక ఎస్సై గోదరి రవి కుమార్ హాజరయ్యారు.

# ఎన్నికల శిక్షణ కేంద్రం పరిశీలన

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్



**జనగామ బ్యూరో, మార్చి 01(జనంసాక్షి ):** సోమ వారం నాడు జిల్లాలోని ఏబీవీ డిగ్రీ కళా శాలో ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ పరి శీలించారు. ఈ సంద ర్భం గా ఆయన మాట్లా డుతూ.. లోక్ సభ ఎన్నికల్లో పీఓలు, ఏపీఓల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా అందరూ శ్రద్ధగా నేర్చుకోవాలని అన్నారు. అలాగే ఎన్నికల నిర్వహణపై జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ శిక్ష ణకు నియోజకవర్గం నుంచి (280) మంది పీవోలు, ఏపీవోలు హాజరయ్యారు. ఈ మేరకు ఎన్నికల సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జనగామ కొమురయ్య, పీవోలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండా దంపతులను కలిసిన కడియం శ్రీహరి కడియం కావ్య



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 01(జనం సాక్షి)** కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం కడియం శ్రీహరి, ఆయన కూతురు కడియం కావ్య సోమవారం అట వీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి దంపతులను రాంనగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల పై వారు చర్చించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతున్న తీరును, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ, పార్లమెంటు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు మొదలైన అంశాల పై వారు అభిప్రాయాలను పంచుకున్నారు. తమ ఇంటికి వచ్చిన సందర్భంగా కడియం శ్రీహరి, కావ్యలను కొండా దంపతులు నూతన వస్త్రాలతో సత్కరించారు....

# పోలీసులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

## ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** పోలీసులు ప్రజలకు జవాబు దారీగా ఉండి పని చేయాలని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల నుంచి వచ్చిన 13 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. వారి సమస్యలు తెలుసుకుని, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రజల సమస్యలపై అలసత్వం వహించొద్దని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, విధులు నిర్వహిం చడంలో అప్రమత్తంగా వ్యవహరి ంచాలని ఈ సందర్భంగా ఎస్పీ చెప్పారు.

# అట్టహాసంగా ఆలయ నిర్మాణ భూమి పూజ

**బేల, ఏప్రిల్ 01 ( జనం సాక్షి ) :** బేల మండలం సాంగిడి పెనుగంగా నది తీరాన రూ.2 కోట్లతో నిర్మించ తలపెట్టిన సుందర శివాలయ ఆలయ నిర్మాణానికి సోమవారం భూమి పూజ అట్టహాసంగా జరిగింది. గ్రామంలోని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యులు గ్రామస్తుల సహకారంతో ఈ మహా కార్య నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.వేద పండితులు శాస్త్రోక్తంగా శివాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ప్రత్యేక పూజలు హెూమం నిర్వహించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీమంత్రి జోగు రామన్న, బీజేపీ నాయకురాలు చిట్యాల సువాసిని రెడ్డి వేరువేరుగా హాజరై ఆలయ నిర్మాణానికి పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు చిప్ప రమేష్,సిద్రప్ అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ రైతుల గురించి మాట్లాడడం విద్యులంగా ఉంది



**బచ్చన్నపేట మార్చి 31 ( జనం సాక్షి )** రైతుల గురించి సాగు తాగునీయ గురించి ఆనాటి ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్ రెడ్డి చేసిన పనులు తప్ప మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పందంగా ఉందని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల ఇన్చార్జి నూకల బాల్రెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ. జనగామ నియోజకవర్గం లో వడగండ్ల వర్షాలు పడి పంటలు నష్టపోతే నష్టపరిహారాన్ని ఇవ్వని కేసీఆర్ రైతుల పక్షపాతి అన్నట్టుగా నేను అండ ఉంటా అంటూ రావడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేసీఆర్ కుంభకర్ణ నిద్ర లేచిండు%ా%ప్రజలను మోసం చేయడానికే నిన్న దేవరుప్పుల కి వచ్చాడు.పంటలు ఎండటానికి కారణం మీ పాపాలు కదా. ముందు చూపు లేకుండా కనీసం పరిజ్ఞానం లేకుండా ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడి రైతులకు తీవ్ర నష్టం కలిగించటం వల్ల ఈరోజు రైతుల పంటలకు మీరు కదా కారకులు.సీఎం పదవిలో ఉండగా మీరు ఏ రోజైనా ప్రత్యక్షంగా రైతులు రైతుల సమస్యలు రైతు కూలీల సమస్యలు పరీక్షించుట కొరకు ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పర్యటించార గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలు టీఆర్ స్ పాలనపై నియంతృత్వ పోకడలకు వ్యతిరేకి ప్రజాస్వామ్య భద్రంగా తీర్పు ఇవ్వగా దాన్ని గౌరవించకుండా ప్రభుత్వాన్ని బజారుకీడుస్తానని పేర్కొనడం ఎంతవరకు సమంజసమని అన్నారు గత ప్రభుత్వ హయాంలో మీకు సరిపడ మెజార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ప్రతిపక్ష నాయకులను బెదిరించి ప్రలోభాలకు గురి చేసి వారిని మీపార్టీలో జాయిన్ చేసుకున్న వ్యక్తి వి నువ్వుకాదా అన్నారు. కెసిఆర్ కు మతిభ్రమించిదని అన్నారు రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలో లేకుండా చేస్తారన్నారు అన్నరు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ డి.రమేష్, కనకయ్య గౌడ్ , నరేష్ ,అఖిల్ మాల తదితరులు పాల్గొన్నారు

# ఓ ప్రభుత్వమా నష్ట పోతున్నా రైతన్నలను కాపాడండి

## భీమదేవరపల్లి మండల తహసీల్దార్ కి మెమోరాండం ఇచ్చిన బీజేపీ నాయకులు



**భీమదేవరపల్లిబీఏప్రిల్01(జనంసాక్షి)**భీమదేవరపల్లి మండల కేంద్రంలోని సోమవారం తాహశీల్దార్ కు బిజెపి నాయకులు మెమరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగాబీజేపీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు మాట్లాడుతూ తీవ్రమైన సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కోరుతూ మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించడం లేదు. మండలంలో కొన్ని చోట్ల సరైన సమయంలో సాగు నీరు వదలకపోవడంతో పంటలు ఎండిపోయాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టం జరిగింది. పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ.10 వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం అందలేదు.వెంటనే పరిహారం అందించి రైతులకు ఉపశమనం కలిగించాలని బీజేపీ మండల పార్టీ పక్షాన కోరుతున్నాం. ఒక్కో ఎకరాకు రూ.20 నుండి రూ.30 వేల వరకు పెట్టుబడి ఖర్చులవుతున్నందున ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల పరిహారం రైతులకు ఏమాత్రం సరిపోదు.కాబట్టి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ పక్షాన కోరుతున్నాం.అట్లాగే యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైనందున తక్షణమే పూర్తి స్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతోపాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించాలి. ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలి. ప్రతి ఏటా తాలు, తేమ, తరుగు పేరుతో క్వింటాలుకు 4 నుండి 6 కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారు. మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినందున వెంటనే ఆ మేరకు కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజప్తి చేస్తున్నాం..అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూ.15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూ.12 వేలు ఇవ్వాలి. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకానక్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలి. సమగ్ర పంటల బీమాన అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలి. కొత్త సాగు విధానంతోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలి. పై అంశాలను జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి వర్యుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే అమలయ్యేలా చూడాలని, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, శ్రీరామోజు శ్రీనివాస్, దొంగల వేణు, అంబీర్ కవిత, మెట్టు అశోక్ రావు,పిల్లి రవీందర్,పోడేటి బిక్షపతి, బైరి సదానందం,సతీష్, పాపారావు,నాగవెల్లి సంపత్. రాజేందర్. అలుగు భాస్కర్, మోలుగు సంపత్, శ్రీనాథ్,వినోద్ , విజయ్. మాధవి,రాజమ్మ, కవిత, త్రిజ్ఞానేశ్వర్, ఉదయ్. జకనపెల్లి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# అగ్గి మల్లయ్య దేవున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే బొజ్జు



**ఖానాపూర్ రూరల్ 1 ఏప్రిల్ (జనం సాక్షి):**ఖానాపూర్ మండలం తర్లపాడ్ గ్రామంలో వెలసిన అగ్గి మల్లయ్య దేవున్ని సోమవారం ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.మొదటి సారి తర్లపాడ్ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బొజ్జు ను గ్రామస్తులు శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,మండల అధ్యక్షుడు ధోనికేని దాయనంద్,పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్,పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 1, (జనంసాక్షి) :**లోక్సభ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉన్నందున ఎన్నికల నిర్వహణలో ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, 004-మంచిర్యాల శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.రాములుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తమకు అందించిన హ్యాండ్బుక్పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణ, పోలింగ్, కౌంటింగ్ కార్యక్రమాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పోలింగ్ రోజు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల విషయంలో ఇబ్బంది తలెత్తినట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని, ఫారం-12డి, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గంలో 227, 003- బెల్లంపల్లి (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గంలో 227, 004-మంచిర్యాల శాసనసభ నియోజకవర్గంలో 287 మొత్తంగా 741 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో లోక్సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్ల పనితీరు వివరించడంతో పాటు పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఫారములు నింపే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర ప్రిసైడింగ్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు ప్రతీ కార్యకర్త సిద్ధం కావాలి

## ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**రేగొండ,ఏప్రిల్ 01(జనం సాక్షి)** రాబో యే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలోని ఎస్.ఎల్.ఎన్ గార్డెన్స్ లో రేగొండ మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ "పదేళ్ల బీఆర్ఎస్ పాల నలో ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయలేదు. ప్రజలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా అవకాశాలు వస్తాయని భవిష్యత్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన పొనగల్లు గ్రామ మాజీ సర్పంచ్ గంపల భాస్కర్పొనగల్లు గ్రామ సర్పంచ్ గంపల భాస్కర్ తో పాటు లింగాల గ్రామానికి చెందిన పలు వురు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారిలో మామిడిశెట్టి రత్నాకర్, కొసరి శ్రీనివాస్, మొగ్రి ఓదెలు, మొగ్రి సారయ్య, ఆకుల సాంబయ్య, సుధాకర్, సారయ్య, రాజమొగిలి ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంటోజు కృష్ణయ్య,కనకం రమేష్,ఎండి. షబ్బీర్,గడ్డం వెంకట స్వామి, మోడెమ్ ఉమేష్ గౌడ్,నడిపెల్లి శ్రీనివాస రావు,మేకల బిక్షపతి, ,యూత్ నాయకులు బోయిని వినోద్,బండారి దేవేందర్, జ ంబుల రఘు,నిమ్మల విజేందర్,సూర వేణు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి రూ 7 వేల 200 ఆర్థిక సహాయం చేసిన తోటి మిత్రులు



**జనం సాక్షి,చెన్నారావుపేట**మండల కేంద్రానికి చెందిన గాదెగొని సదయ్య అనారోగ్యానికి గురై మృతి చెందగా, మృతుని కుమారుడు రాజు అతని తో చదువుకున్న మిత్రులు రూ.7 వేల 200 ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్థిక సాయం అందించిన వారిలో కెంచ ప్రవీణ్,అన్న బీరయ్య, వల్ల వేణు,పులిశెరు రాజేందర్, పల్లకొండ తిరుపతి, కేంచ అనిల్,రాస మల్ల సతీష్, వైనాల రాజు,ఎడ్ల రాజిరెడ్డి, గొట్టే రాజు,రోడ్డ కుమార స్వామి,నల్లతీగల శ్రీనివాస్, పీరాల ప్రవీణ్, పులి రమేష్, యోగేశ్వర్,జగదీశ్,రాజ్ కుమార్, నల్లాల రాజు,పృధ్వి, జగన్ మోహన్,కార్తీక్,శీలం రమేష్, సురేందర్,పిట్టల వీరస్వామి,దుడ్డే రమేష్ లు ఉన్నారు.

# ప్రమాదాల నివారణకు పోలీస్ చర్యలు

## మూల మలుపుల వద్ద చెట్లను తొలగించిన పోలీసులు



**పాలకుర్తి ఏప్రిల్ 01 (జనంసాక్షి)** రహదారుల మూలమలుపుల వద్ద ముళ్లపదలు కమ్ముకో వడంతో తరచూ ప్రమాదాలు జరుగుచున్నాయి. సోమవారం మండలంలోని మైలారం శివారులో ద్విచక్ర వాహనాన్ని తప్పించ బో యి అదుపుతప్పి కారు బోల్తాపడడంతో స్పందించిన పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్ ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. మైలారం సమీపంలో గల రోడ్లకు ఇరువైపులా మూలమలుపుల వద్ద చెట్ల పొదలు అమ్ముకోవడంతో జెసిబి సహాయంతో చెట్ల పొదలను తొలగించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. పోలీసుల కృషిని వాహన దారులు మైలారం గ్రామస్తులు అభినంది ంచారు. మూలమలుపుల వద్ద వాహన దారులు నెమ్మదిగా వెళ్లాలని సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై సాయి ప్రసన్న కుమార్ లు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో వడదెబ్బ తీవ్రతపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## వంగర పిహెచ్ఎస్సి వైద్యాధికారి డా. రుబీనా



**భీమదేవరపల్లిబీఏప్రిల్ 01 (జనం సాక్షి)** మండ లంలోని వంగర గ్రామంలో వడదెబ్బ తగల కుండా గ్రామస్తులకు సలహాలు, సూచనలు వంగర పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రుబీనా వివరించారు. ఈ సందంర్భంగా వారు మాట్లాడుతూ, వడదెబ్బ తగిలిన వ్యక్తిని నీడ ప్రదేశంలో ఉంచి, చల్ల టి నీటితో తూడువాలని, ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీరు లేదా ఓఆర్ఎస్ సాగిం చాలని అన్నారు. అత్యవసరమైతే అంబు లెన్స్ 108 ద్వారా సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు. సబ్ సెంటర్ కేంద్రాలలో ఏఎన్ఎం, ఆశా వర్కర్ల దగ్గర ఉచిత ఓఆర్ఎస్ ప్యాకెట్లు లభిస్తాయని తెలిపారు. తప్పనిసరి పరిస్థితిలో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు లేదా టోపీ, తెల్ల రుమాలు ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.ఎల్.ఎన్ స్వామి, విమల, స్వరూప, స్వరూపారాణి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు అవగాహనా



**మల్హర్, ఏప్రిల్ 01(జనంసాక్షి)** మలారం గ్రామప ంచాయతీ కార్యా లయం ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మల్లారం గ్రామపం చాయతీ పరిధిలోని మల్లారం, దబ్బ గట్టు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఉపాధి కూలీ లందరికీ 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 100 రోజులు ప్రతి ఒక్కరికి నూతనంగా లభించడం తో పాటు ఉపాధి వేతనం 272 నుండి 300 రూపాయలు పెరగడం జరిగిందని తెలిపారు. మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి కూలీలు ఈ అవకాశాన్ని వినియోగించుకొనీ, ఎక్కువ సంఖ్యలో రావలసిందిగా పంచాయతీ కార్యదర్శి చేలకల రాజు యాదవ్ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రకాష్ రావు, మాజీ వార్డు సభ్యులు మేకల రాజయ్య, గ్రామ పెద్దలు నేరేడు కోమ్మ రాజేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత గ్రామప ంచాయతీ కారోబార్ జె శ్రీకాంత్, అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 1 (జనం సాక్షి)** వరంగల్ నగర సమీపంలోని తిమ్మాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నోడల్ ఆఫీసర్ నాగ నారాయణ ఖిలా వరంగల్ పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తో టకూరి నర్సయ్య, పసునూరి బిక్షపతి, పిన్నిటి రాజేశ్వర రావు, ముప్పా సతీష్ ,షణ్ముఖ రెడ్డి తో పాటు స్థానిక రైతుల మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో నేడు ఎన్నికల నిర్వహణపై సమావేశం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లాకే ంద్ర ంలోని ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నేడు(మంగళవారం) పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి పార్లమెంటు ఎన్నికల విధులు కేటాయించిన నోడల్ అధికారులు, పోలీస్, అటవీ, ఆబ్కారీ, ఆదాయపు పన్ను శాఖ అధికారులతో పాటు స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, ఫ్లైయింగ్, సెక్టార్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపిడిఓలు సమగ్ర సమాచారంతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ కోరారు. విధులు కేటాయించిన సిబ్బందికి ఎలాంటి మినహాయింపు లేదని, సమావే శానికి గైర్హాజరైతే ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## పోగొట్టుకున్న వారి సెల్ ఫోన్ల అప్పగింత



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 1 (జనం సాక్షి)** ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ వారు సి ఈ ఐ ఆర్ పోర్టల్‌ను ఉపయోగించి 06 - పోగొట్టుకున్న మొబైల్‌లను గుర్తించడం జరిగింది మరియు అట్టి సెల్ ఫోన్ల ను పోగొట్టుకున్న వారు అయినా ఎండి పాషా, ఎస్. టి.రాజు, పి. సాయికు మార్, ఏ.అనిల్, పి. శివ లకు అందజేసాము. అని ఇన్స్పెక్టర్ శివకుమార్ తెలిపారు ఒకవేళ ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నట్లయితే, ముందుగా మీసేవాలో దరఖాస్తు చేసుకోండి మరి యు మిస్సింగ్ అయినా మొబైల్‌లను ట్రాక్ చేయడానికి సీఈఐఆర్ పోర్టల్‌లో కూడా నమోదు చేయాలని ఇన్స్పెక్టర్ సూచించారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర



**చిట్యాల ఏప్రిల్ 1 (జనంసాక్షి)** ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుం బాలను సోమవారం ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు పరామర్శించి తమ సంతాపం తెలిపారు. మం డలంలోని తిరుమ లాపుర్ గ్రామంలో గోప గాని సురేందర్, బోన గాని వరలక్ష్మి, మండల కేంద్రంలోని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ తండ్రి అల్లకొండ సారయ్య ,జడల్ పేట శివారు గాంధీనగర్ గ్రామంలోని బొట్ల రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపం తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా నాయకులు ఏ కు రవీందర్, దొడ్డికిష్టయ్య, సోషల్ మీడియా గుంటుక కిషోర్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండలఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య నందరాజు నాయక్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొట్ల రవి, గుండెపు రెడ్డి రవీందర్ రెడ్డి ,ఓబిసి సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కొక్కుల సదానందం బుర్ర లక్ష్మణ్ గౌడ్, గంగాధర్ రవి, కొక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై కేసీఆర్ ది కపట ప్రేమ

**చెన్నూర్, ఏప్రిల్, 0 1 (జనం సాక్షి)**మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు జాడి రాజేందర్ మీడియా ముఖంగా కెసిఆర్ రైతుల పట్ల కపట ప్రేమను చూపిస్తు పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడని మండిపడ్డారు. కెసిఆర్ చేపట్టిన పంట పొలాల బాటపై ఘాటుగా స్పందిస్తూ గత పది సంవత్సరాల కాలంలో రైతులను దోచుకున్నది టిఆర్ఎస్ నేతలే అని ఆయన విమర్శించారు. పదేళ్ల కాలంలో వ్యవసాయ పద్ధతులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. పదేళ్ల పరిపాలన చూడలేకనే నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కార్మికులు కర్షకులు రైతులు అందరూ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ఆనందంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పటిష్టంగా అమలు చేస్తుందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సుమారు 14 స్థానాలను కైవసం చేసుకుంటుందని అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారని ,ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుస్తారని బిఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, బీ రేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీవోలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణా కార్యక్రమం నిర్వహణ




### బమ్మెర పోతన పనుల పరిశీలన

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ బ్యూరో, మార్చి 01(జనంసాక్షి ):** సోమవారం నాడు, జిల్లాలోని పాలకుర్తి మండ లంలోని బమ్మెర పోతన పనులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా బమ్మెర పోతన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే మిగిలిన పనుల నిమిత్తం బడ్జెట్ కు సంబంధించి అవసరమైన మేరకు నిధుల మంజూరుకి ప్రాతిపాదనలు పంపాలని సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తహసీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ శిక్షణ కా ర్య క్ర మానికి మం డలం నుంచి మొత్తం (304) మంది హాజరైనట్లు తెలిపారు. రానున్న లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. పీఓలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైనట్లు చెప్పారు. ఇందులో భాగంగా వారికి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలకు సంబంధించి తగు సూచనలు చేశారు. అంతకుముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీఓలు, ఏపీఓలకు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఘనపూర్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశం, డీఈఈ జీవన్, ఈఈ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రిసైడింగ్ అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ లకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ




**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 01 , (జనం సాక్షి ) :** రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఘనపూర్ డిఎస్ వెంకన్న ఉదయం10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఘనపూర్ నియోజకవర్గ స్థాయి నందలి ఎన్నిక విధులు పడిన మూడు వందల మంది ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ లకు జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల శివునిపల్లి నందు ఆరు గురు శిక్షణ నిపుణుల చేత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రిసైడింగ్,అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులకు ఎన్నికల విదులు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్( ఈవీఎం) లను అమర్చు విధానము, మాక్ పోల్ నిర్వహించు విధానము, ఫారం 12-డి బ్యాలెట్ ఓటును వినియోగించు విధానం, ఇతర ఎన్ని కల విధుల పట్ల క్షుణ్ణంగా అవగాహన కల్పించినారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్( భూసేకరణ) జనగామ వల్లెం సుహాసిని ఈకార్య్ర కమాన్ని పర్యవేక్షించి వారిస లహాలు సూచనలుతెలియచేసినారు.ఈకార్యక్రమంలోరెవెన్యూ డివిజనల్ అధికారి డిఎస్ వెంకన్న, తహాసిల్దార్ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్, ఘన్పూర్ నియోజకవర్గ స్థాయి నందలి 9 మండలాల తాహసిల్దారు, డిప్యూటీ తాసిల్దారులు, వారి స్టాఫ్,శిక్షణననిపుణులు ఆలేటి రాజేందర్, తదిత రులు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్ధతు ధర చెల్లించాలి



### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మద్దతు ధర చెల్లించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నందు పౌర సరఫరాలు, డిఆర్డీఏ, మార్కెటింగ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సోమవారం ప్రతి మండలంలో ఒక కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు నిర్దేశించిన మేర అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించు విదంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించేందుకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. ధాన్యం ఏ గ్రేడ్ రకానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2183 రూపాయలు మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. నిర్ణయించిన కనీస మద్ధతు ధరకంటే తక్కువకు కొలుగోలు చేస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తారని హెచ్చరించారు. ధాన్యం విక్రయాలపై సలహాలు, సూచనల కొరకు పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని, రైతులు ఫోన్ ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటలకు వరకు కంట్రోల్ రూము కు కాల్ చేయడానికి అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. కొనుగొలులో ఉన్న ఇబ్బందులను, మార్కెట్ ధరను దృష్టిలో ఉంచుకుని రైతులు ఒకేసారి మూకుమ్మడిగా ధాన్యాన్ని మార్కెట్ తీసుకురాకుండా దశల వారిగా తీసుకురావాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం విక్రయాలకు వచ్చినపుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం మొదటి రెండు పేజీలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల అధికారి నర్సింగరావు, డిఎం రాఘవేందర్, డిఆర్డీఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.